GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 20 -04-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# మూగ రోదన

- పశుగ్రాసం దొరకక అల్లాడుతున్న మూగజీవాలు
- వరిసాగు తగ్గడంతో తీవ్ర ఇబ్బందులు
- పొరుగు ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్న రైతులు

వేసవి వచ్చిదంటే పశువులకు మేత కష్టాలు తప్పడంలేదు. వేసవికాలంలో మేత, నీరు దొరక్క మూగ జీవాలు అల్లాడుతున్నాయి. పశుగ్రాసం కరువు అవడంతో రైతులు పొరుగు ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. మేత కంటే దాని రవాణే వారికి తడిసి మోపెడవుతోంది. లారీ గడ్డి 25వేల రూపాయల నుంచి 30 వేల రూపాయల వరకు పెట్టి కొనుగోలు చేస్తున్నారు.

ఆసిఫాబాద్,(క్రైమ్ మిర్రర్):

2లో



# నీటి సంరక్షణ కోసమే వాటర్ షెడ్ పథకాలు

- వాటర్షెడ్ పథకాలతో ఎనిమిది గ్రామాల స్వరూపాలు మారుతాయి.
- పది కోట్ల 58 లక్షలతో కోహిర్ మండలంలోని పీచర్యాగడ్ వాటర్షెడ్ పథకం
- స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.1.58 కోట్ల రూపాయల చెక్కుల పంపిణీ
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

2లో

# వీడిన మర్డర్ మిస్టరీ



- అక్రమ సంబంధమే హత్యకు కారణంలి
- 5 లక్షల 50 వేలు నగదు ఎటియోస్ కారు,5 సెల్ ఫోన్లు స్వాధీనం
- 5 గురు నిందుతులు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ఇటీవల కాలంలో అక్రమ సంబందాల కారణంగా అనేక హత్యలు జరుగుతున్నాయి. ఈ తరహా హత్యల్లో ఎక్కువగా మగ వాళ్లే బలయ్యారు. భార్యలు అక్రమ సంబంధం పెట్టుకుని భర్తలను మట్టుబెట్టిన ఘటనలు కోకొల్లలుగా జరిగాయి. అక్రమ సంబంధాల కారణంగా ప్రియులతో కలిసి భర్తలను

7లో



# మిషన్ భగీరథ పనుల వల్లే రోడ్లు అధ్వానం

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**7, 8వ వార్డులలో రూ 21 లక్షలతో డ్రైనేజ్, సిసి రోడ్ల పనులు**

**షాద్ నగర్ పట్టణ అభివృద్ధికి కృషి**

క్రైమ్ మిర్రర్: గతంలో మిషన్ భగీరథ పనుల వల్ల పట్టణంలో అనేక సీసీ రోడ్లు ధ్వంసం అయ్యాయని, ఫలితంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అన్ని సిసి రోడ్లను నిర్మాణం చేసి మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించడానికి కృషి చేస్తున్నామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎనిమిదో వార్డులో శివ హౌస్ నుండి అనంతయ్య ఇంటి వరకు 10 లక్షల రూపాయల విలువైన సిసి రోడ్డు పనులతో పాటు అనిల్ ఇంటి నుండి దయానందం ఇంటి వరకు 5 లక్షల రూపాయల జనరల్ ఫండ్ తో 8వ వార్డులో సీసీ రోడ్డు పనులు, అదేవిధంగా ఓల్డ్ హైవే భరత్ పెట్రోల్ పంపు నుండి భాష్యం స్కూల్ వరకు ఆరు లక్షల రూపాయల జనరల్ ఫండ్ తో ఏడో వార్డులో సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీత మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితరులు శంకుస్థాపన చేశారు. స్థానిక నాయకులు పుర ప్రముఖులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పట్టణ అభివృద్ధి కోసం అనేక నిధులు కేటాయించి మౌలిక సదుపాయాల రూపకల్పనకు పెద్ద ఎత్తున కృషి చేస్తుందని పేర్కొన్నారు. గతంలో మిషన్ భగీరథ పనుల నిమిత్తం అనేక సీసీ రోడ్లు ధ్వంసం అయ్యాయని వాటిని మళ్లీ పునర్ నిర్మించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపాలిటీ నుండి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు రోడ్లు డ్రైనేజీలు విద్యుత్ దీపాలు మంచినీరు తదితర అవసరాలను పూర్తిస్థాయిలో తీర్చేందుకు కృషి చేస్తామన్నారు. వేసవికాలం ని దృష్టిలో పెట్టుకుని నీటి సరఫరాకు ఎలాంటి అవంతరాలు లేకుండా మున్సిపల్ కార్యాలయానికి అన్ని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజలు ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరించాలని అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఇక ముందు పెద్ద ఎత్తున ఒక ఉద్యమంలో చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శాంతమ్మ, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య తదితర స్థానిక నేతలు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



# మూగ రోదన

కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వివిధ గ్రామాల్లో రైతులకు పశు పోషణ పెను భారంగా మారింది. జిల్లాలో వరి పంట అతి తక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తుంటారు. జిల్లాలో దహెగాం, సిర్పూర్(టి), తిర్యాణి, రెబ్బెన, కౌటాల, బెజ్జూరు, కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ మండలాల్లో మాత్రమే వరి సాగు చేస్తుంటారు. వాంకిడి, కెరమెరి, జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్ మండలాల్లో నీటి లభ్యత లేని కారణంగా అక్కడి రైతులు ఆరుతడి పంటలైన పత్తి, సోయా పంటలనే పండిస్తుంటారు. దీంతో ప్రస్తుతం గ్రామాల్లో గ్రాసం కోసం రైతులు ఇబ్బందులు పడుతూ ఈ వేసవిలో పశువులకు గ్రాసం ఎలా సమకూర్చాలో అర్థంకాక ఆందోళన చెందుతున్నారు. కుమరం భీం జిల్లాలో 10,17,833 పశువులు ఉండగా ఆవులు 2,78,674, బర్రెలు 51,354, గొర్రెలు 83,813, మేకలు 1,84,726 ఉన్నట్లు పశువైద్యాధికారులు చెబుతున్నారు. వీటన్నింటికి సరిపడా గ్రాసం లేక ఎక్కడి నుంచి తెచ్చుకోవాలో తెలియక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో అనుకున్నంత స్థాయిలో వరి సాగు చేయకపోవడంతో పక్క జిల్లాలైన మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్ తదితర ప్రాంతాల నుంచి రైతులు వరి గడ్డిని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం గడ్డి కొరత ఏర్పడి డిమాండ్ బాగా పెరిగింది. వరి గడ్డి కట్టకు రూ.120నుంచి రూ.130 ధర ఉండగా, లారి గడ్డి రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు పెట్టి కొనాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి పశు వైద్య కేంద్రాల ద్వారా గ్రాసం సరఫరా చేస్తే తమకు కొంతైనా ఊరట లభిస్తుందని జిల్లాలోని రైతులు విన్నవించుకుంటున్నారు.

**ప్లాస్టిక్ కవర్లను తింటూ.. మురుగునీరు తాగుతూ..**

జిల్లా అంతటా పశుగ్రాసం కొరత తీవ్ర రూపం దాల్చింది. పశు గ్రాసం కోసం రైతులు చాలా ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోంది. పశుగ్రాసం దొరకక పశువులు విలవిలలాడుతున్నాయి. ఓ వైపు తాగునీరు, మరో వైపు పశుగ్రాసం లభించక పశువులు బక్కచిక్కి పోతున్నాయి. దీంతో రైతులకు పశు పోషణ భారం కావడంతో కబేళాలకు అమ్మేస్తున్నారు. ఇక ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ పట్టణ ప్రాంతంలో పశువుల తీరు దయనీయంగా మారింది. గ్రాసం దొరకక చెత్త కుప్పలపై ఉన్న కాగితాలను, ప్లాస్టిక్ కవర్లను తింటూ మురికి కాలువల్లో నీటిని తాగుతూ రోగాల బారిన పడుతున్నాయి. ఇప్పటి వరకు పశుగ్రాసం కొరతను తీర్చేందుకు పశు సంవర్ధక శాఖ అధికారులు నీటి వసతి ఉన్న ప్రాంతాలను గుర్తించి పశుగ్రాసం పెంచే విధంగా రైతుల్లో అవగాహన కల్పించడం లేదంటున్నారు. పశు సంవర్ధక శాఖాధికారులు పట్టించుకోక పోవడంతో పశు గ్రాసాన్ని పెంచేందుకు ఆసక్తి చూపడం లేదు.

**కబేళాలకు తరలుతున్న పశువులు..**

పశుపోషణ భారంగా మారడంతో రైతులు వాటిని కబేళాలకు తరలిస్తున్నారు. రైతులు అల్లారుముద్దుగా పెంచుకున్న తమ పశువుల ఆకలి కేకలను వినలేక దయనీయ దుస్థితిని చూడలేక దళారులకు అమ్ముకుంటున్నారు. పాడి పశువులు కళ్ల ముందే కబేళాలకు తరలి పోతున్న తీరును చూస్తూ రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. స్థానిక దళారులు పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రకు చెందిన దళారులు పలు గ్రామాల్లో పశువులను కొనుగోలు చేస్తూ రాత్రికి రాత్రే కబేళాలకు చేరవేస్తున్నారు.

# నీటి సంరక్షణ కోసమే వాటర్ షెడ్ పథకాలు

సంగారెడ్డి , ఏప్రిల్ 19 (క్రైమ్ మిర్రర్): నీరు లేనిది మానవ మనుగడ లేదని మానవ మనుగడకు అవసరమైన నీటి సంరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకాలను అమలు చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం కోహీర్ మండలం పీచెర్యాగడ్ గ్రామంలో ప్రధానమంత్రి కృషి సించాయి యోజన 2.0 పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకాలను జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాటర్షెడ్ కార్యక్రమంలో భాగంగా ఉత్పాదకత పెంపుదల, జీవనోపాదుల పెంపుదల కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.1 కోట్ల 56 లక్షల రూపాయల రుణాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడారు. పంచభూతాలలో భాగమైన మీరు భూమి సంరక్షించడం కోసం వాటర్ షర్ట్ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. వర్షపు నీటిని ఎక్కడికి అక్కడ భూమిలోకి ఇంకేలా కందకాలు చిన్న చిన్న చెక్ డ్యాములు నిర్మించడం లాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా భూగర్భ జలాల పెంపు కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం వ్యవసాయ, వ్యవసాయ వ్యవసాయేతర రంగాల అభివృద్ధి కోసం వాటర్షెడ్ నిధులను కేటాయించి మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు కోటి 56 లక్షల రూపాయలు అందజేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళలు విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మహిళలు చదువుకుంటే ఆ ఇంటి రూపురేఖలే మారుతాయి అన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం, ఆడబిడ్డ చదువు ఇంటికి వెలుగు అన్న నినాదంతో ముందుకెళుతుందన్నారు. జిల్లాలో మహిళా విద్య అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేయాలని సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో పనిచేస్తున్నదన్నారు. ఈ వాటర్షెడ్ను ఉపయోగించుకొని రానున్న ఐదు సంవత్సరాల్లో పీచేర్యాగడ్ తో పాటు పరిసర గ్రామాల రూపురేఖలు మారుతాయి అన్నారు. వాటర్షెడ్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఈ ప్రాంత ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మంత్రి ఈ సందర్భంగా ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయాలని పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం రంగులు వేయడం సీసీ కెమెరా ఏర్పాటు చేయడం ఇలాంటి పనులు చేపట్టాలని విద్యార్థులు కోరగా మంత్రిస్తా అనుకూలంగా స్పందించారు. త్వరలోనే ప్రభుత్వం ద్వారా ఆయా అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నట్లు విద్యార్థులకు మంత్రి సందర్భంగా హామీ ఇచ్చారు.

## ఎయిర్‌పోర్టులో మహిళా కమాండోలు

రంగారెడ్డి, (క్రైమ్ మిర్రర్): శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని ఎయిర్‌పోర్ట్ అధికారులు తెలిపారు. ఎయిర్‌పోర్టులో ఇప్పటివరకు పురుషుల కమాండోలను బందోబస్తులో ఉంచగా తాజాగా శనివారం నుంచి వారితో పాటు ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా మహిళ కమాండోలను బందోబస్తులో ఉంచినట్లు తెలిపారు. ఎయిర్‌పోర్టులో వివిధ రకాల సవాళ్లను ఎదుర్కొందుకు వీలుగా నాలుగు వారాల పాటు శిక్షణ ఇచ్చిన 15 మంది మహిళా కమాండోలను నియమించినట్లు ఎయిర్‌పోర్టు వర్గాలు తెలిపాయి.



## వాస్తవాలను ప్రజలకు చెప్పేందుకే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్




**గుండాల క్రైమ్ మిర్రర్:యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలంలోని అనంతారం గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కుమ్మరికుంట్ల రాజరత్నం ఆధ్వర్యంలో డా.ఆర్ ఆర్ అంబేద్కర్,రాజ్యాంగ చిత్ర పటాలను చేతిలో పట్టుకొని ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల ,రాజ్యాంగ విలువల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం ను విలువలను తుంగలో తొక్కి పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్న రాజ్యాంగాన్ని మార్చాలనుకోవడం మంచిది కాదని ,అంబేద్కర్ ను రాజ్యాంగాన్ని అనేక సార్లు బీజేపీ అవమానించిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏలూరి రాంరెడ్డి ,పొన్నగాని నారాయణ,మాజీ సర్పంచ్ డెన్నిస్ రెడ్డి, గ్రామశాఖ రాములు ,మాజీ వార్డు సభ్యులు వహీద్ ,స్వామి, రంజిత్ కుమార్,మల్లయ్య ,జమాల్,రత్నం కార్యకర్తలు ,నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ప్లీనరీని విజయవంతం చేయండి.


**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (%ఖఖీ%) రాష్ట్ర అధ్యక్షులు డా. చీమ శ్రీనివాస్ గారి పిలుపు మేరకు, ఏప్రిల్ 21 రోజున సికింద్రాబాద్ లో సీతాఫల్మండి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో ప్లీనరీ సమావేశం జరగబోతుంది. ఈ ప్లీనరీ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీ లో భాగంగా 250 గజాల స్థలాన్ని ,25 వెయ్యిల పెన్షన్ సౌకర్యాన్ని మరియు ఇల్లు కట్టుకోవడానికి 10 లక్షల రూపాయలు వెంటనే అమలు చేయాలని కోరుతున్నాం అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా. కె.వి కృష్ణారావు మరియు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య లు డిమాండ్ చేసారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న తొలిదశ ,మలిదశ ఉద్యమకారులు అందరు మరియు శ్రేయోభిలాషులు అందరు పెద్దఎత్తున సికింద్రాబాద్ లో సీతాఫాల్మండి ఫంక్షన్ హాల్ లో జరిగే ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ తెలంగాణ ఉద్యమ కారులు రవిచంద్ర చౌహాన్, పెళ్ళూరి విజయ్ కుమార్,రెడ్డే బోయిన వరలక్ష్మి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు , రాచమల్ల ఉమా యాదవ్ రాష్ట్ర కార్య దర్శి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం, కామని అనంతలక్ష్మి, స్వరూప, ధనలక్ష్మి, జయ, పద్మ, మేరీ, యాకలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బాలకృష్ణ పదవీ విరమణ సభ
# ఉపాధ్యాయ సంఘాల ప్రశంసలు వెల్లువెత్తిన వేడుక

- గురువు సేవలకు కృతజ్ఞతా పూర్వక వీడ్కోలు - నేతాజీ నగర్ పాఠశాలలో హృదయాన్ని హత్తుకునే వేడుక
- గురువు'గా గుర్తింపు పెద్ద బహుమతే - బాలకృష్ణ పదవీ విరమణ సభలో స్పష్టీకరణ
- పాఠశాల ఒక కుటుంబమైంది - బాలకృష్ణ భావోద్వేగ ప్రసంగం
- బాలకృష్ణ పదవీ విరమణ - విద్యార్థుల నుంచి అశ్రునయన వీడ్కోలు

**గండిపేట్ :(క్రైమ్ మిర్రర్)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్‌పల్లి డివిజన్‌లో ఉన్న నేతాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శేగుంట బాలకృష్ణ పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని దత్తు, జైపాల్ సహకారంతో పాఠశాల ఆవరణలో వైభవంగా నిర్వహించారు. వేడుకలు శేగుంట బాలకృష్ణ స్వయంగా అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. సరస్వతి పూజ, జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన కార్యక్రమంలో పాఠశాల టీచర్లు మమత, మహేశ్వర్, లక్ష్మి, యాదమ్మలు శాలువాలతో బాలకృష్ణ మరియు ఆయన సతీమణి భాగ్యవతిని ఘనంగా సత్కరించారు. అనంతరం సన్మాన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి సదానందం, జిల్లా సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షుడు గోపాల్, మండల ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు టీఆర్‌టీఓ సుదర్శన్, బాలకృష్ణ సేవలను ప్రశంసిస్తూ ఘనంగా సన్మానించారు. స్థానిక నాయకులు, నవ యువ యూత్ క్లబ్ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.4 వ తరగతి 5 తరగతి విద్యార్థులు తమ ఉపన్యాసాల్లో బాలకృష్ణ గురువు సేవలను స్మరించుకున్నారు. తన్యాకుమారి, సంధ్యా, హర్షవర్ధన్ తదితరులు ఆయన మార్గదర్శనాన్ని గొప్పగా వర్ణించారు. విద్యార్థుల ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అతిథులు పాటల రూపంలో ఆయన సేవలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా శేగుంట బాలకృష్ణ భావోద్వేగంతో మాట్లాడుతూ, "ఈ పాఠశాల నా జీవన యాత్రలో ఒక అద్భుతమైన భాగం. ఎన్నో మధురానుభూతులు ఇక్కడ నాకు లభించాయి. విద్యార్థుల్లో విలువలు, ఆచరణలు నాటేందుకు ప్రయత్నించాను. వారు నన్ను గురువుగా గుర్తించడమే నాకు గౌరవం," అన్నారు. తల్లిదండ్రులు, సహచరులకు కృతజ్ఞతలు





తెలుపుతూ, "ఈ జ్ఞాపకాలే నా జీవితాన్ని ముందుకు నడిపిస్తాయి," అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గౌడ్, సుదర్శన్ గౌడ్, దత్తు నేత, జైపాల్, కృష్ణా, కుమార్ యాదవ్, బాలాజీ, వెంకటేష్, క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్, సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్, లావణ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోండి

- అడ్వకేట్ పద్మజ

**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి -** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల మండల ప్రజలు ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అడ్వకేట్ పద్మజ కోరారు. శనివారం గుమ్మడిదల మున్సిపాలిటీ కార్యాలయంలో అడ్వకేట్ లీగల్ యాడ్ క్లినిక్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక న్యాయ సలహా శిబిరంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన పలు కుటుంబ వివాదాలు, భార్యాభర్తల మధ్య తలెత్తే సమస్యలు, భూ తగాదాలు తదితర అంశాలపై అడ్వకేట్ పద్మజ న్యాయ సలహాలు, పరిష్కార మార్గాలను సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సాధారణ ప్రజలు ఖర్చుతో కూడిన న్యాయపరమైన సహాయం పొందలేని పరిస్థితుల్లో, లీగల్ యాడ్ క్లినిక్ ద్వారా ఉచిత న్యాయ సేవలు అందించడమే తమ ఉద్దేశమని తెలిపారు. పని దినాల్లో మండల




ప్యారా లీగల్ వాలెంటరీ లలితను సంప్రదించి తమ సమస్యలను వివరించవచ్చని, ప్రతి శనివారం తన ఆధ్వర్యంలో నేరుగా న్యాయ సలహాలు అందిస్తూ సంబంధిత కుటుంబాలకు పరిష్కారం చూపుతామని వెల్లడించారు. గుమ్మడిదల మున్సిపాలిటీ మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలకు చట్టపరమైన పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు.

# రాంపూర్(కలన్) గ్రామంలో డ్రగ్స్,కల్తీ కల్లుపై అవగాహన కార్యక్రమం



**పిట్లం క్రైమ్ మిర్రర్:** పిట్లం మండలం రాంపూర్(కలన్) గ్రామంలో శనివారం తెలంగాణ నార్కోటిక్స్ ఆధ్వర్యంలో కల్తీ కల్లు,గంజాయిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నార్కోటిక్ సీఐ రమేష్ రెడ్డి మాట్లాడుతూ....గంజాయి,కల్తీ కల్లు తాగడం వలన ప్రాణాలు పోతాయని,యువత,ప్రజలు వీటికి దూరంగా ఉండాలని అన్నారు.యువత గంజాయి,డ్రగ్స్ వాడి పెడదారిన పడకుండా తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిట్లం ఎస్సై రాజు,ఎంపీవో రాము,గ్రామపంచాయతీ కార్యదర్శి భాస్కర్,పిట్లం ఆరోగ్య సిబ్బంది,అంగన్వాడి టీచర్లు ఇందిరా,రాజమణి,ఏఎన్ఎంలు పెంటమ్మ,అంబిక,ఆశ కార్యకర్తలు మంగ,భూలక్ష్మి,పోలీస్ సిబ్బంది,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

- 53 యూనిట్ల రక్తం సేకరణ
- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెక్కపూడి గాంధీ, ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా

**కూకట్ పల్లి, ఏప్రిల్ 19 (క్రైమ్ మిర్రర్) :** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన విభాగం (ఐవిఎఫ్) కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కూకట్ పల్లి మాధవరం నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెక్కపూడి గాంధీ, ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా లు మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువజన విభాగం రాష్ట్ర నాయకులు కాపర్తి నాగరాజు, ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ను ప్రత్యేకంగా అభినందించారు. దేశంలోనే తలసేమియా చిన్నారుల కోసం అత్యధిక యూనిట్లను సేకరించిన సంస్థగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, కామారెడ్డి రక్తదాతల సమూహం ఆవిర్భవించడం జరిగిందని అన్నారు. నేటి వరకు 2400 యూనిట్ల రక్తాన్ని అందజేయడం జరిగిందని ఈ శిబిరాలను విజయవంతం నిర్వహిస్తున్న డాక్టర్ బాలు సేవలు ఎంతగానో అభినందనీయం అని అన్నారు. రక్తదాతలకు ప్రశంస పత్రాలను, పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రోజా దేవి, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పార్శి ప్రకాష్, యూత్ అధ్యక్షులు కట్ట రవికుమార్, తెరల శ్రీనివాస్, దొంతుల అన్నయ్య, నాయకులు చంద్రకాంత్, సంజీవ రెడ్డి, లక్ష్మీ హరినాథ్, నారాయణ, రమేష్, నిర్వాహకులు నవీన్, నగేష్, అజిత్, శివకుమార్, ప్రవీణ్, పబ్బ నరేష్, లింగ వేణుగోపాల్, సతీష్, రమాకాంత్, ఐవిఎఫ్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, నరేష్, రామకృష్ణ, సాయి, జమీల్, వెంకటరమణ, టెంపుల్ చైర్మెన్ ప్రవీణ్ కుమార్ గుప్తా, ఉప్పల రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.







# మంచినీటి విషయంలో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు

- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 19 (క్రైమ్ మిర్రర్) :** గత రెండు రోజుల క్రితం కేపీహెచ్బీ డివిజన్ కు సంబంధించిన ప్రజలు మంచినీరు సరిగా రావడం లేదని నీటి కొరతతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అలాగని మోటార్లు సహాయంతో నీరు తీసుకుంటున్నా కేసులు పెట్టి మోటార్లు ఎత్తుకుపోతున్నారని అధికారులపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి ఫిర్యాదు చేశారు. ఈ నేపద్యంలో శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కెపిహెచ్బి ఒకటవ ఫేస్ రెండవ లైన్ ధనలక్ష్మి సెంటర్ వద్ద హెచ్ఐజి, ఈడబ్ల్యూఎస్ గృహ సముదాయాల ప్రాంతంలో నీటి సరఫరా ఏ విధంగా జరుగుతుందో ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి వెళ్లారు. స్థానిక ప్రజలు గత పది ఏళ్ల కాలంలో ఇంత నీటి కొరత ఎప్పుడు రాలేదని, అంతేకాకుండా కలుషిత నీరు వచ్చి చేరుతుందని.. మోటర్లు సాయంతో నీరు తీసుకుంటున్న అవి కూడా తీసుకెళ్లిపోయి, అక్రమంగా తమపై కేసులు పెడుతున్నారని, ఇలాగైతే ఏ విధంగా బతికేదని వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వాటర్ అధికారుల తో మాట్లాడి సాధారణ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగనివ్వద్దని, గత పది ఏళ్ల కాలంలో ఎప్పుడు ఇలాంటి నీటి కొరత లేదని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్లే నీటి కొరత ఏర్పడుతుందని ఎక్కడి కక్కడ నగరంలో చెరువులను ఎండగట్టి భూగర్భ జలాలు ఇంకిపోయేలా చేశారని, హైదరాబాద్ నగర ప్రాముఖ్యత దిగజారిపోయిందని. అంతేకాకుండా కెపిహెచ్బి కి నీటి నిలువ కోసం లక్షల గ్యాలన్లతో నీటి ట్యాంకు నిర్మించామని గతంలో ఎంతో పొదుపుగా నీటిని వాడుకుంటూ ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకునేవారుమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన విధానం తెలియడం లేదని, దీంతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగిన ఎడల ఊరుకునే ప్రసక్తే లేదని, ఏదైనా ఇబ్బంది కలిగించిన నీటి సరఫరా కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ మహానగరంలో ఒకప్పుడు బిందెలతో నీటి కోసం యుద్ధాలు జరిగేవని నేడు అదే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వాటర్ వర్క్స్ అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేశ ప్రజా గొంతుక రాహుల్ గాంధీ ఆయన సంకల్పం ముందు ఈ కుట్రలు, అక్రమ కేసులు బలాదూర్

- దేశం కోసం గాంధీ కుటుంబం అనేక త్యాగాలు చేసింది
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం
- బీజేపీకి, ఈడీకి భయపడుతుందని అనుకుంటే అది కమలం పార్టీ పొరపాటే




**కూకట్ పల్లి, ఏప్రిల్ 19 (క్రైమ్ మిర్రర్) :** కేంద్రమంత్రి బండి సంజయ్ గాంధీ కుటుంబం పై చేసిన అనుచిత వ్యాఖ్యలను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తీవ్రంగా ఖండించారు. శనివారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దేశంలో గాంధీ కుటుంబమే ఆస్తులను సంపాదించాలని అనుకుంటే వందల మంది ముఖ్యమంత్రులను కేంద్ర మంత్రులను చేసింది వాళ్ళు అవినీతి కి పాల్పడకపోయేదా, దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబాన్ని బధనామ్ చేస్తున్నారు..! స్వాతంత్ర ఉద్యమంలో నేషనల్ హెరాల్డ్ పత్రిక ప్రజల గొంతుకగా నిలిచింది. స్వాతంత్ర ఉద్యమంలో భారతీయుల తరుపున ఒక పత్రిక ఉండాలనే లక్ష్యంతో నెహ్రూ 1938 లో నేషనల్ హెరాల్డ్ ను ప్రారంభించారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ సొంత పత్రికైనా నేషనల్ హెరాల్డ్ కు కాంగ్రెస్ సాయపడడంలో తప్పేముంది, అందులో వ్యక్తిగతంగా సోనియాగాంధీ, రాహుల్ గాంధీకి ప్రయోజనాలేముంటాయి, ఇక్కడ డబ్బు మార్పిడి లేనప్పుడు మనీలాండరింగ్ కేసు ఎలా నమోదు చేస్తారు. రూ 90 కోట్లు అప్పుల్లో కూరుకుపోయిన నేషనల్ హెరాల్డ్ ఎలాంటి లాభపేక్ష లేని యంగ్ ఇండియా సంస్థ ద్వారా గట్టెకించేందుకు ప్రయత్నిస్తే తప్పు పడతారా ? మొత్తమంతా పారదర్శకంగా ఉన్నా రాజకీయకక్షతో కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకున్న బీజేపీ తమ అవసరమైనపుడల్లా ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగపరుస్తోంది. ఈడీ, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసుల నమోదుతో ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుందని అన్నారు. దేశంలో రోజు రోజుకు బీజేపీ ప్రభుత్వం మసకబారడం, కాంగ్రెస్ ప్రజలకు చేరువవుతుండంతో దిక్కు తోచని నరేంద్ర మోదీ సర్కార్ మరోసారి ఈడీ అస్త్రాన్ని ఉపయోగించింది. బడుగు, బలహీన వర్గాలకు సామజిక న్యాయం అందించాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ ను ఆ వర్గాలు అక్కున చేర్చుకుంటే పాలుపోనీ బీజేపీ ఈడీ పేరుతో కుట్రలు ప్రారంభించింది అన్నారు. బీజేపీ నేతలకు మతం తప్ప అభివృద్ధి పై ధ్యాస లేదన్నారు. కులం, మతం పేరు చెప్పుకొని ఇంకెన్నాళ్లు పబ్బం గడుపుకోవాలని చూస్తారన్నారు. తెలంగాణాలో బీజేపీ అధికారంలోకి వస్తుందనుకోవడం పగటి కలే అన్నారు. బలం లేకున్నా ఎందుకు హైద్రాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ పార్టీ మద్దతు ఉంటుందన్న ఆశతో, ఎవరి ఓట్లు వస్తాయనే నమ్మకంతో బరిలో నిలిచారని అన్నారు. బిఆర్ఎస్ తో రహస్య ఒప్పందం నిజం కదా, సంఖ్య బలం లేని మీరు ఎవ్వరి ప్రేమతో ఇంకా ఎవ్వరి అండదండాలు చూసుకొని పోటీచేస్తున్నారు. 25 ఏండ్ల క్రితం మురికికూపంగా ఉన్నసబర్మతి నదిని బీజేపీ పర్యటన హబ్ గా మార్చుకుందన్నారు. కానీ తెలంగాణాలో మూసి రివర్ డెవలప్మెంట్ కు ఎందుకు అడ్డుపడుతున్నారని బీజేపీ నేతల తీరు సరైయింది కాదన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక, జిర్ణించుకోలేక ప్రజను ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

# తెలంగాణ , కర్నాటక ముఖ్యమంత్రులు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి

- రజకుల ఎస్సీ అంశంపై సుదీర్ఘంగా చర్చించిన రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, ప్రభాకర్ మడివాల
- ఉమ్మడి కార్యాచరణతో ఉద్యమం చేద్దాం - గోపి రజక



**వికారాబాద్,ఏప్రిల్ 19(క్రైమ్ మిర్రర్):** దేశవ్యాప్తంగా ఒకే రిజర్వేషన్ కల్పించి ధోభీలకు న్యాయం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరిన ప్రభాకర్ మడివాల. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం ఎక్మాయిలో శ్రీశ్రీశ్రీ బాలప్ప స్వామి ఆశ్రమ పీఠాధిపతి పరమపూజ్య శ్రీ డాక్టర్ శ్రీనివాస స్వామిజీ , జిల్లా అధ్యక్షులు సి హెచ్. రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రాష్ట్ర అధ్యక్షుల సమావేశానికి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, కర్నాటక రాష్ట్ర మడివాల సంఘం నౌకర సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ మడివాల హాజరై మాట్లాడుతూ ఒకే వృత్తి చేసే ధోభీలకు భిన్న రిజర్వేషన్లు ఉండటం సరైనది కాదని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చొరవ తీసుకుని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. కర్నాటక , తెలంగాణ రాష్ట్రంలోని రజకులు అన్ని రంగాల్లో వెనుకబడినారని ఆవేదన వ్యక్తంచేశారు.కావున బడ్జెట్ కేటాయించి వృత్తిదారుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. ఫిబ్రవరి 1న మడెలేశ్వరస్వామి జయంతిని కర్నాటక రాష్ట్రంలాగే తెలంగాణలో సెలవు దినంగా ప్రకటించి ప్రభుత్వం అధికారికంగా చేయాలని గోపి రజక కోరారు. రెండు రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశవ్యాప్తంగా ధోభీలకు ఒకే రిజర్వేషన్ ఉండాలన్నా ఆమె కన్న కలలను సాకారం చేయాలని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను ప్రభాకర్ మడివాల కోరారు.ఎస్సీ జాబితాలో చేర్చే అంశంపై త్వరలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలతో కలిసి ఉమ్మడి కార్యాచరణ చేస్తామని గోపి రజక అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి.అశోక్ , జిల్లా సంయుక్త కార్యదర్శి సి.వెంకటయ్య , అంబేద్కర్ యువజన సంఘం అన్నారం అధ్యక్షులు సాయిలు,సిహెచ్ నాగేష్, రాజు మడివాల సేడం తాలూక కోశాధికారి తదితరులు పాల్గొన్నారు

# బి.ఆర్.ఎస్ యువ నాయకుడు మాటేటి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పువ్వాడ జన్మదిన వేడుకలు



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ యువ నాయకుడు మాటేటి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మమత మెడికల్ కళాశాలలోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసం వరకు కొనసాగింది. అనంతరం అజయ్ కుమార్ తో కేక్ కట్ చేపించి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం చేశారు. తరువాత ప్రభుత్వాసుపత్రి నందు మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కర్ణాటి కృష్ణ ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్ తో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. కళ్యాణ్. సాయి,వియుకే ప్రాంక్ ఉపేందర్ ,ఖమ్మం అప్డేట్స్ పవన్ ,వరుణ్ ,నజీర్ , కళ్యాణ్. చందు. గండికోట ఉపేందర్. నవీన్. ఇస్మాయిల్. తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండలం సోళీపురం గ్రామ లక్ష్మీనరసింహ యోగానంద బ్రహ్మోత్సవాల మహోత్సవాల 126వ సంవత్సర ఆరాధన సహిత సప్తాహ మహోత్సవాలా సందర్భంగా గ్రామంలో గత 22 సంవత్సరంగా కొనసాగుతున్న అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలను శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గ్రామాల్లో నిర్వహించే ఈ బండలాగుడు పోటీలకు ప్రత్యేక ఆకర్షణ ఉంటుందని, బండలాగుడు పోటీలు నిర్వహించే గ్రామాలలో పండగ వాతావరణం ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు బండలాగుడు పోటీలకు వచ్చే పశుపోషకులు ఎంతో శ్రద్ధగా వారి పశువులను పోషిస్తారని పశువులను సొంత బిడ్డల మాదిరి చూసుకునే వారిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సోలిపురం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటయ్య, సాయి చరణ్ రెడ్డి, వెంకట్రావు, ఆగారం ప్రకాష్, శేఖర్ రెడ్డి, వనపర్తి మాజీ కౌన్సిలర్ బ్రహ్మంచారి, యాపర్ల రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంజాయి రమేష్, శ్యాంసుందర్, రవి నాయక్, భాస్కర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, వెంకటయ్య, ఓమేష్, కృష్ణయ్య యాదవ్, క్యామరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు




# పిడుగుపాటుకు ఎద్దు గేదే మృతి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల పరిధిలోని రత్తిపల్లి గ్రామములో శుక్రవారం రోజు రాత్రి గాలి వాన పిడుగులతో కూడిన కురిసిన వర్షంకు గ్రామానికి చెందిన నెల్లికంటీ చంద్రయ్య అనే రైతుకు చెందిన ఒక గేదె,ఎద్దు మృతి చెందడం జరిగింది.సుమారు 2 లక్షల రూపాయలు నష్టం వాటిల్లినట్టు గ్రామస్థులు కుటుంబసభ్యులు తెలిపారు.ప్రభుత్వం చంద్రయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

# నవతరానికి దిక్సూచి బచ్చిరేడ్డి,జగన్మోహన్ రెడ్డి,గురునాథ్ రెడ్డి : గుత్తా సుఖేందర్ రెడ్డి

- పలివెలలో స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలు ఆవిష్కరణ

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వ్యక్తులు కొండవీటి బచ్చిరెడ్డి ,కొండవీటి జగన్మోహన్ రెడ్డి లు అని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.మునుగోడు మండల పరిధిలోని పలివెల గ్రామంలో స్వాతంత్ర సమరయోధుడు కొండవీటి బచ్చిరెడ్డి, కొండవీటి జగన్మోహన్ రెడ్డి ల విగ్రహాలను శుక్రవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు..శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.నల్లగొండ జిల్లా పలివేల విప్లవాల కిల్లా,స్వాతంత్ర సమరయోధులు విప్లవాలకు మారుపేరు కొండవీటి బచ్చిరెడ్డి, కొండవీటి జగన్మోహన్ రెడ్డి లు అన్నారు..నల్లగొండ జిల్లాలోని ప్రాజెక్టులు పూర్తి చేసి నిరు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళు _న్నామన్నారు.. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ. కొండవీటి బచ్చిరెడ్డి, జగన్మోహన్ రెడ్డిలు యావత్ తెలంగాణ ప్రజలకు పోరుబాట చూపారాన్నారు..ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు నంద్యాల నరసింహారెడ్డి, పల్లా వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యాం ప్రసాద్ రెడ్డి, ఉజ్జిని రత్నాకర్ రావు, కొండవీటి సునీల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి స్వరాజ్యం, మాజీ జెడ్పిటిసి గోస్కొండ లింగయ్య, చెరుపల్లి వెంకన్న, చెరుకు జనార్దన్ ,చెరుకు కృష్ణయ్య, గోసుకొండ శ్రీశైలం, ఆనగంటి కృష్ణ ,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు..





# వీడిన మర్డర్ మిస్టరీ..

చంపుతున్నారు భార్యలు. ఇలాంటిదే ఓ ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలో చోటుచేసుకుంది. పెబ్బేరు మండలం సూగూరు గ్రామ శివారు లో 18.03.25 న హత్యకు గురైన రవి కేసును పోలీసులు చేదించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ వెల్లండించారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మృతుడు భార్య సునీత కు అరవింద్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఉంది. తమ అక్రమ సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడని భావించిన సునీత ప్రియుడికి తెలిపింది భర్తను హతమార్చడానికి కుట్ర పన్ని.రవిని మద్యం త్రాగడానికని పిలిపించి ఊరి బయటకు తీసుకెళ్లి చంపాలని పథకం వేసుకున్నారు. ముందుగా అనుకున్నట్టు కారుని తీసుకొని అయ్యవారిపల్లికి వచ్చి భగవంతు, గిరిని ఎక్కించుకొని వెంకటాపురం వచ్చి ఒక కిరాణం షాపులో మద్యం బాటిల్స్ మరియు పథకం ప్రకారం వాటర్ బాటిల్స్ ప్యాకేజీ కవర్ లు మరియు చేతులకు వేసుకోవడానికి నల్ల కవర్స్ తీసుకున్నారు. అక్కడి నుండి సూగూరుకు వెళ్ళి ఆంజనేయులుతో రవికి ఫోన్ చేయించి మద్యం త్రాగుదామని అంబేద్కర్ బొమ్మ దగ్గరకి రావాలని పిలిచారు, కారులో ఎక్కించుకుని కొత్త సూగుర్, పాత సూగుర్ మధ్యల గల శ్మశానవాటిక దగ్గర కూర్చుని మద్యం తాగుతూ రవికి ఎక్కువ తాగించి మత్తులోకి వెళ్ళేలా చేసి రాత్రి 08:00 గంలకు పథకం ప్రకారం అందరూ కలిసి రవి ముఖానికి ప్లాస్టిక్ కవర్లు చుట్టి ఊపిరి ఆడకుండా చేసి హత్య చేశారు.

5 లక్షల 50 వేలు నగదు

**1కారు 5- సెల్ ఫోన్లు. స్వాధీనం**

ఈ కేసును చేధించి నేరస్తులను పట్టుకుని, వారి నుండి నగదును మరియు బంగారు వస్తువులను స్వాదీనం చేసుకోవటానికి సహకరించిన పోలీసు అధికారులు,సిబ్బంది ని వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, కొత్తకోట సీఐరాంబాబు,పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, వెంకటేశ్వర్ రెడ్డి, కానిస్టేబుళ్లు, మురళి, వెంకట్రాములు, నరసింహ, మధు, బాలరాజు, మహిళ కానిస్టేబుల్, అనిత, ఎస్పీ అభినందించి నగదు రివార్డు అందజేశారు...

## రాజ్యాంగ పరిరక్షణకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండల కేంద్రంలో శనివారం ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు ఏలూరి రామ్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి లింగాల భిక్షం పాల్గొన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం కీలక పాత్ర పోషించింది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించి భారత మాత నుదుటిన తిలకం దిద్దిన పోరాట వీరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అని కాంగ్రెస్ పార్టీ కేవలం దేశానికి స్వాతంత్ర్యం కోసమే కాంగ్రెస్ పార్టీ సమూహం ఏర్పడిందని అన్నారు బాపు గారు భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం అహింస అనే ఆయుధాన్ని ఎంచుకొని పోరాటం చేసి స్వతంత్రం వచ్చేదాకా పోరాటం చేశాడని అలాగే స్వాతంత్ర్యం వచ్చాక భారతదేశానికి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిపి అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించడంలో కీలక పాత్ర పోషించింది కాంగ్రెస్ పార్టీ అని అంబేద్కర్ గారికి రాజ్యంగా బాధ్యతలు ఇచ్చి అతి పెద్ద రాజ్యాంగాన్ని నిర్మించే స్వేచ్ఛను కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. 1950 జనవరి 26 నుండి భారతదేశానికి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది అని అన్నారు భారతదేశాన్ని సర్వసత్తాక సార్వభౌమాధికార గణతంత్ర రాజ్యంగా ప్రకటించుకున్నాం అని అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ భారతదేశం రాజ్యాంగం యొక్క హక్కు అని అన్నారు. తల్లి సోనియమ్మ తెలంగాణ ప్రజల ఆకాంక్ష వలన తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది అని అప్పటినుండి దొరల పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పులఉబ్బిలోకి వెళ్లిందని రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలు లేక ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగుల సమస్యలు పెరిగిపోయాయి అని అన్నారు. అనంతరం దళితవాడలో సన్నబియ్యంతో భోజనం చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పొడిశేటి వెంకన్న షర్ఫుద్దీన్ ప్రశాంత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఆకుకూరలు తినండి. ఆరోగ్యంగా ఉండండి



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా :** గుండాల మండలంలోని సీతారాంపురం అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం, కార్యక్రమాలో భాగంగా అంగన్వాడి సూపర్వైజర్ యాకూబ్ పాషా బేగం మాట్లాడుతూ గర్భవతులు మరియు బాలింతలు ఐరన్ కాల్సియం విటమిన్ కలిగిన ఆహారం తీసుకోవాలని బిడ్డ పెరుగు దల,బరువు, ఎత్తు విషయం లో తల్లులు తగు శ్రద్ధ వహించాలని, మరియు సరైన పోషకాలు అందేలా చూడాలని, బాలామృతం ప్రతి రోజు 100గ్రామ్ లు పెట్టాలని వివరించారు.మరియు తల్లులు పోషకాహారలోపం తో ఉండకూడదు.తినే ఆహారం అన్ని రకాల పోషకాలు ఉండేలా పప్పులు, ఆకుకూరలు, పాలు, పెరుగు,పండ్లు తీసుకోవాలని, త ద్వారా మన శరీరానికి అన్ని రకాల విటమిన్ స్, ప్రోటీన్స, లభిస్తాయని,బిడ్డ, కు మొదటి 1000రోజులు చాలా ప్రాముఖ్యత గురించి వివరించారు.ఒక చిన్నారి బిందు శ్రీ కి అన్న ప్రసన్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంనర్సయ్య ,అంగన్వాడి టీచర్స్ జీ.వాణి, జే. నిర్మల, ఆశ వర్క లావణ్య, ఆయాలు మంజుల,సుశీల, రేణుక,గర్భిణీ స్త్రీలు,తల్లులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఈడి ఆఫీస్ ను ముట్టడించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఇండియన్ యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయభాను, రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈడి ఆఫీస్ ముట్టడి ముట్టడి చేయడం జరిగింది. బిజెపి ప్రభుత్వం నియంతల ప్రవర్తిస్తూ ప్రశ్నించే వారిని అణిచివేత గురిచేస్తూ సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఇతర సీనియర్ నాయకుల పై అన్యాయంగా చార్జి షీట్ వేయడాన్ని వ్యతిరేకిస్తూ యూత్ కాంగ్రెస్ నాయకులు ఈడి ఆఫీస్ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సయ్యద్ ఖలీద్, తెలంగాణ జనరల్ సెక్రటరీ రవికాంత్ గౌడ్, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్, మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజు గొల్లూరి, బాలాపూర్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నర్సింగ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సామ వరుణ్, సుధాకర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ రజతోత్సవ సభతో కాంగ్రెస్ ఖతం

- గ్యారెంటీల అమలులో ఘోర వైఫల్యం
- దమ్ముంటే స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాలి
- బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్



**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ఈనెల 27న జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభతో రాష్ట్రంలో కాంగ్రెస్ పని ఖతం కాకతప్పదని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ అన్నారు. వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రంతో పాటు జగత్ పల్లి, మణిగిల్ల, ఆల్వాల్, చిన్న మందడి గ్రామాల్లో వాకిటి శ్రీధర్ అధ్వర్యంలో రజతోత్సవ సభ సన్నాహక సమావేశాలు నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు, రేవంత్ రెడ్డి సర్కార్ పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని,అందుకే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గ్రామాల్లో తిరగడానికి జంకుతున్నారని ఎద్దేవా చేశారు. దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. 15 నెలల రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి విధ్వంసానికి గురైందని ధ్వజమెత్తారు.ఐదేళ్ళ తన పదవీకాలంలో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపారని అన్నారు. నియోజకవర్గంలో మాజీ మంత్రి రోడ్ల విస్తరణ, చేరువుల మరమ్మత్తు మెడికల్ కాలేజ్,జె.ఎన్.టి.యు కాలేజ్,అగ్రికల్చర్ కాలేజ్,లక్ష ఎకరాలకు సాగు నీళ్ళు అందించి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని ఉంచారని అన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి ఆగిపోయి,సంక్షేమ పథకాల కోతతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అందుకే ప్రభుత్వ మెడలు వంచి హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రజతోత్సవ సభ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు .కెసిఆర్ హయాంలో తెలంగాణ సుభిక్షంగా అభివృద్ధిలో ఉన్నదని, అటువంటి తెలంగాణను కాంగ్రెస్ అధోగతి పాలుజేసిందని, అందుకే ప్రజలంతా సమాయత్తమై ఈ ప్రభుత్వంపై పోరాడాలని పిలుపునిచ్చారు.ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న రేవంత్ రెడ్డి పాలనను అడ్డుకోకుంటే రాష్ట్రం మరింత విధ్వంసానికి గురవుతుందని హెచ్చరించారు.పెద్దమందడి మండలం జగత్ పల్లి, మనిగిళ్ళ, పెద్దమందడి, అల్వాల, పెద్దమందడి చిన్నమందడి గ్రామాల సమావేశాల లో మట్లాడి భారాస రజోత్సవ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేణు, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి , మణిగిల్ల శ్రీనివాస్ గౌడ్, గోపాల్ పెట్ మండల పార్టీ అధ్యక్షుడు బాలరాజు, సింగిల్ విండో ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ , గొర్ల కాపరుల డైరెక్టర్ నాగేంద్ర యాదవ్ , చిట్యాల రాము, కోట్ల వెంకటేష్, శివ గౌడు మరియు లక్ష్మణ్ గౌడ్ , సేనాపతి , బి,ఆర్ఎస్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయికి వ్యతిరేకంగా యువతను చైతన్యం చేస్తున్న డివైఎఫ్ఐ పాత్ర ఆదర్శవంతమైంది

- యువతి, యువకుల చైతన్యం కోసం మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలి
- భువనగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వి సంతోష్ కుమార్
- డాక్టర్ ఎడ్ల అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి, ఏప్రిల్ 19(క్రైమ్ మిర్రర్):** డ్రగ్స్ గంజాయికి, ఆన్లైన్ బెట్టింగులకు వ్యతిరేకంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్యా డివైఎఫ్ఐ నిర్వహిస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్ర అభినందనీయంగా ఉందని ఇలాంటి సైకిల్ యాత్రను మరిన్ని నిర్వహించాలని భువనగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వి సంతోష్ కుమార్, డాక్టర్ ఎడ్ల అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ కుకుట్ల శివాని అధ్యక్షతన జరిగిన యువ చైతన్య సైకిల్ యాత్ర సభలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో అనేకమంది డ్రగ్స్ గంజాయికి బానిసలుగా మారి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, అదేవిధంగా ఆన్లైన్ బెట్టింగ్లకు అలవాటు పడి కుటుంబాలను ఇబ్బందులు పెడుతున్నారని ఇలాంటి పరిస్థితులలో డివైఎఫ్ఐ యువజన సంఘం ఇంత మంచి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని వారు కొనియాడారు. గ్రామాల్లో యువకులు ఖాళీ సమయాలలో ఉపాధి కోసం విద్యపై దృష్టి పెట్టి జీవిత లక్ష్యాన్ని చేరుకునే విధంగా కృషి ఉండాలి తప్ప మాదకద్రవ్యాలకు చెడు వ్యసనాలకు బానిసలుగా మారకూడదని వారు పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ యువజన సంఘం చేస్తున్న కృషిని జిల్లావ్యాప్తంగా విస్తరిస్తే మరింత యువతకు ఉపయోగం జరిగే అవకాశం ఉంటుందని మా వైపు నుండి అన్ని రకాల సహకారం ఉంటుందని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు యాత్రకు సంఘీభావంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ మాట్లాడుతూ యువతను చైతన్యం చేసే యాత్రలు రాజకీయ పార్టీలు తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా యాదాద్రి భువనగిరి జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొల్లెపల్లి కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి తీసుకోవడం వల్ల అనేక రకాలుగా ఆరోగ్యం దెబ్బతిని కేసుల పాలు అయితే చట్టాలు కఠినంగా ఉన్నాయని, వ్యసనాలకు యువతి యువకులు లోను కావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మాకోల సత్యం, మాజీ ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఎడ్ల శ్రీనివాస్, సైకిల్ యాత్ర బృంద దానికి నాయకత్వం వహిస్తున్న గడ్డం వెంకటేష్, పల్లె మధు కృష్ణ, కవిడే సురేష్, బండారు శ్రవణ్, దుబ్బాక జగన్, ఎండి సోహెల్, జోకు మహేష్, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, శ్రీమన్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్, ఎండి. సలీం, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ, రజక సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, సిపిఎం మండల కార్యదర్శి వర్గసభ్యులు కొండ అశోక్, సిపిఎం శాఖ కార్యదర్శి కుకుట్ల కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కూకుట్ల చొక్కాకుమారి, ఐద్వా మండల కమిటీ సభ్యురాలు కొండ హైమావతి, యువజన సంఘం నాయకులు సాజిద్, నేహాల్

## భూ భారతితో సమస్యలు పరిష్కారం:- చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య






**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్ పల్లి మండలంలో బద్దం మాణిక్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సులో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, చేవెళ్ల శాసనసభ్యులు కాలె యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. భూ వివాదాల శాశ్వత పరిష్కారానికే 'భూభారతి' చట్టంను ప్రభుత్వం తీసుకొచ్చిందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. వివాదాలకు తావులేకుండా రైతులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఆధార్ తరహాలో భూదార్ కార్డు మే మొదటి వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తారని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులే గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని, నిర్ణీత కాల వ్యవధిలో వాటిని పరిష్కరిస్తారని వివరించారు. ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాదిలోపు భూ సంబంధిత సమస్యలపై అర్జీలు పెట్టుకునే అవకాశం కల్పించారని వివరించారు. భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు తరహాలో భూదార్ కార్డు ఇస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్తో నెలకొన్న భూ సమస్యలతో పాటు ఇతర సమస్యలన్నింటికీ భూ భారతి చట్టంతో పరిష్కారం కానున్నాయన్నారు. ఆధార్ నెంబరు మాదిరిగా భూములకు సైతం భూదార్ నెంబరులు ఇవ్వనున్నట్లు, ప్రతీ మార్పు సర్వే మ్యాప్తో చేయబోతున్నారన్నారు. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ భూమి హక్కులు భద్రం భూ సమస్యల సత్వర పరిష్కారం రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు. గతంలో ధరణి వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. భూ భారతి వల్ల రైతులకు మేలు జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

